క్లుప్తంగా

ప్రభుత్వ వ్యవసాయ భూములకు రీ సర్వే



చుండూరు(వేమూరు): ప్రభుత్వ వ్యవసాయ భూములను రీ సర్వే చేశామని తహసీల్దార్ నాగరాజు తెలిపారు. మంగళవారం చుండూరు మండలం చినపరిమి గ్రామంలో రీ సర్వే 13వ నోటిఫికేషన్ గజెట్ ప్రచురింప చేశారు. అనంతరం ఆయన రీ సర్వే కాపీని రైతులకు చదివి వినిపించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశామని నాగరాజు అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేరుగ సుభాషిని, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరరావు, రైతులు పాల్గొన్నారు.

ప్రజల చేతిలో ప్రభుత్వం



చుండూరు(వేమూరు): ప్రజల చేతిలోకి ప్రభుత్వం వచ్చిందని తహసీల్దార్ నాగరాజు తెలిపారు. చుండూరు మండలంలోని చినపరిమి గ్రామంలో ప్రజల చేతిలో ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాట్సాప్ గవర్నెన్స్ కార్యక్రమంపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామలింగేశ్వరరావు, రాజేష్, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

దీక్షకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు



వేమూరు: రైతుల సమస్యల పరిష్కారం కోసం దీక్ష చేశానని వేమూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో నాలుగు రోజులు చేసిన ఈ దీక్షకు రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిగా సహకరించారని ఆయన పేర్కొన్నారు. దీక్షకు సహకరించిన ప్రతి రైతు, నాయకుడు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

ఆశా కార్యకర్తలకు సమావేశం



వేమూరు: తల్లిపాల వారోత్సవాలకు ఆశా కార్యకర్తలు పూర్తిగా సహకరించాలని పెరవలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సౌమ్య తెలిపారు. పెరవలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి నెలా మొదటి మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీ వరకూ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో కె.పున్నారావు, అనూష పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు



తెనాలి రూరల్: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించమని తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ హెచ్చరించారు. రూరల్ గ్రామం నందివెలుగులో 1.73 ఎకరాల డొంక పోరంబోకు అన్యాక్రాంతం అయిన ఘటనపై సర్వే జరిపి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా డొంక పోరంబోకును ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి ఉన్నారని, రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే జరిపిన అనంతరం ప్రభుత్వ భూమిగా నిర్ధారించి దానిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూములను అనుమతి లేకుండా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పాఠశాలలో మంచినీటి కుళాయిలు ఏర్పాటు

తెనాలి: సమాజసేవలో ఒక నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్న సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ, వాసవి క్లబ్ సభ్యులు అభినందనీయులని మండల తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ అన్నారు. ఆయా సంస్థల స్థానిక సరేంద్ర దేవ్ కాలనీలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పైపులైన్, కుళాయిలు, సింకులను మంగళవారం తహసీల్దార్ ప్రారంభించారు.

మండుతున్న ఎండలు.. ఎండుతున్న పంటలు!

ఉద్యానవన పంటలకు ఎండ తాకిడి



కిష్కిందపాలెం సమీపంలో నేలచూపులు చూస్తున్న కంద పంట



పోతార్లంక వద్ద ఎండ తాకిడికి ఎండిపోతున్న పసుపు పంట

కొల్లూరు: వాతావరణ మార్పులు.. అధికమైన ఎండల కారణంగా పచ్చని పంటలు నేలచూపులు చూస్తున్నాయి. గత కొద్ది రోజులుగా విపరీతమైన ఎండలు ఉండడంతో ఎదిగే పంటలు ఎండిపోతున్నాయి. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలో సుమారు 13 వేల ఎకరాలలో వాణిజ్య పంటలైన పసుపు, కంద, అరటి, తమలపాకు, బొప్పాయి, జామ వంటి పంటలతో పాటు, కూరగాయల పంటలు సాగవుతున్నాయి. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు తోడు వేసవిని తలదన్నేలా ఎండలు మండుతుండడంతో తీవ్ర నీటి ఎద్దడి ఎదురై పంటలు ఎండిపోతున్నాయి. పంటలు కళ్ల ముందే ఎండిపోతుండడంతో వాటిని కాపాడుకునేందుకు విద్యుత్తు మోటర్ల ద్వారా రైతులు నిరంతరం నీటి తడులు అందిస్తున్నారు. అయినా ఫలితం లేక పంటలన్నీ నేలవాలుతున్నాయి. పంటలు ఎదుగుదలను కోల్పోయి గిడసబారిపోతుండడంతో రైతాంగం ఆందోళన చెందుతుంది.

బిడ్డకు తల్లిపాలు అమృతం



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఎంపీపీ నరేంద్ర

అమర్తలూరు(వేమూరు): బిడ్డకు తల్లిపాలు అమృతం అని మండల ప్రాథమిక వైద్యాధికారి వెంకటలక్ష్మీ అన్నారు. అమర్తలూరు మండలం యలవర్రు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ రాపర్ల నరేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలు తాగే పిల్లల్లో శారీరక, మానసిక వికాసం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అనంతరం గర్భిణులకు ఎంపీపీ సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఇంటూరు మండల ప్రాథమిక వైద్యులు ప్రదీప్, అమర్తలూరు సెక్టార్ సూపర్‌వైజర్ పి.నాంచారమ్మ, మోపర్రు సెక్టార్ సూపర్ వైజర్, టి.విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

యడ్లపల్లి(వేమూరు): తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని గ్రామ సర్పంచ్ షేక్ ముంతాజ్ బేగం తెలిపారు. చుండూరు మండలం యడ్లపల్లి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. చుండూరు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతల మాట్లాడుతూ.. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాలాంటిదని అన్నారు. ప్రతి తల్లి బిడ్డలకు ముర్రుపాలు ఇవ్వాలని ఆమె కోరారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

నేటి సంస్కరణ సభను జయప్రదం చేయాలి

చుండూరు(వేమూరు): చుండూరు దళిత మృతవీరుల సంస్కరణ సభను బుధవారం చుండూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు చుండూరు దళిత పోరాట కమిటీ అధ్యక్షులు జాలాది మోజెస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం రక్త క్షేత్రం వద్ద అమర వీరులకు నివాళులర్పించి దళిత మృత వీరుల సంస్కరణ సభ నిర్వహించనున్నామని.. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

'పొలం పిలుస్తోంది'లో రైతులకు అవగాహన



చావలి కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి



పల్లెకోన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



పాంచాలవరం గ్రామంలో హేమంత్ భరత్

వేమూరు: జింక్ లోపం ఉంటే వరి ఆకులపై తుప్పు మచ్చలు ఉంటాయని మండల వ్యవసాయాధికారి జి.ప్రేమసాగర్ అన్నారు. వేమూరు మండలంలోని చావలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జింక్ లోపం నివారణకు జింక్ సల్ఫేట్ పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం పల్లెకోన, కోనేటిపురం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయశాఖాధికారి బి.బ్రహ్మారెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. మాజీ సర్పంచులు రాయన ప్రసాదరావు, మండవ రామకోటేశ్వరరావు, ఏఈవోలు లక్ష్మి ప్రసన్న, వాగోలు బుష్, అఖిల, వీఏఏలు రత్నరాజు, యుగంధర్, రైతులు పాల్గొన్నారు.

అమర్తలూరు(వేమూరు): రైతులందరూ ఖరీఫ్ సీజనలో ఈ–పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.హేమంత్ భరత్‌కుమార్ తెలిపారు. అమర్తలూరు మండలం పాంచాలవరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. వెద పద్ధతి సాగు చేస్తున్న పొలాల్లో ఇనుప ధాతు లోపాలు గమనించి అన్నబేధి నిమ్మ ఉప్పు పిచికారీ చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి రవీంద్రబాబు, పి.సువర్ణరావు, డి.మాధవి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

అమర్తలూరు(వేమూరు): గ్రామ పంచాయతీల్లో పైప్‌లైన్‌లకు లీక్‌ల మరమ్మతులు చేశామని డిప్యూటీ ఎంపీడీవో జొన్నలగడ్డ వినయబాబు తెలిపారు. అమర్తలూరు గ్రామ పంచాయతీ తాగు నీరు పైపు లైను లీక్ కావడంతో మంగళవారం మరమ్మతులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పైపు లైనులు లీక్ అయితే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించవద్దు



స్మార్ట్ మీటర్లు వద్దంటూ వినతిపత్రం అందిస్తున్న నాయకులు

బాపట్ల: విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దంటూ సీపీఎం బాపట్ల కార్యదర్శి సీహెచ్ గంగయ్య పేర్కొన్నారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక బాపట్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ.. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే ప్రజలు తిరగబడాలని, నివాస గృహదారుల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్ బిగించడాన్ని వ్యతిరేకించాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో దోపిడీ చేస్తే మరో బషీర్బాగ్ లాంటి విద్యుత్ ఉద్యమం నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లను ప్రతిఘటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ మజుందార్‌లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వై.శరత్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు వై.భాస్కరరావు, సీపీఎం సీనియర్ నాయకులు ఓ.నాగేశ్వరరావు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు సుభాషిణి, సీపీఐ పట్టణ నాయకులు నాగేశ్వరరావు, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్ అడుగుజాడల్లో మోదీ పాలన



ధర్నా నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నిర్వాహకులు

భట్టిప్రోలు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అదాని స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజల నుంచి దోపిడీ చేయాలన్న ఆలోచనలకు వ్యతిరేకంగా పోరుబాట సాగిద్దామని వామపక్ష పార్టీల ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం భట్టిప్రోలు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెరిగి వినియోగదారులు అల్లాడుతుంటే.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల అడుగుజాడల్లో పాలన సాగిస్తోందని ఆరోపించారు. దీనిపై సబ్‌స్టేషన్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం ఏఐటీయూసీ, సీఐటీయూ, ఏఐఎఫ్‌టీయూ నాయకులు జి.బాలాజీ, ఎం.సత్యనారాయణ, ఎం.వెంకట్రావు, వివిధ సంఘాల నాయకులు ఎ.రామస్వామి, జి.నాగరాజు, పి.మనోజ్, బి.శ్రీనివాసరావు, ఎ.వీరమోహనరావు, నాగూర్ మీరా, వీర ప్రసాద్, జి.సుధాకర్, జి.దానియేలు, ఎప్రాయం తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న సత్యనారాయణ

భట్టిప్రోలు: గతేడాది జాతీయ చేనేత దినోత్సవ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల నిరసన దీక్షలలో భాగంగా ఆయన ప్రచారం నిర్వహించి భట్టిప్రోలు మండలంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీన భట్టిప్రోలు రథం సెంటర్‌లో చేనేత కార్మికుల నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి దీక్ష ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య, అఖిలపక్ష పార్టీ, అనుబంధ చేనేత కార్మిక సంఘాల నాయకులు గొట్టుముక్కల బాలాజీ, మర్రివాడ వెంకట్రావులు ముఖ్యఅతిథులుగా విచ్చేయనున్నట్లు వివరించారు. చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



గెలుపొందిన క్రీడాకారులతో శ్రీనివాసరావు

బాపట్ల: వాలీబాల్ పోటీల్లో బాపట్ల పబ్లిక్ స్కూలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. గోవాలో గత నెల 26, 27 తేదీల్లో జరిగిన 15వ జాతీయ యువజన వాలీబాల్ క్రీడా పోటీల్లో ప్రథమస్థానం పొందడం ఎంతో గర్వకారణమని శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పబ్లిక్ స్కూలులో ఏర్పాటు చేసిన సమావేశంలో క్రీడాకారులను అభినందించారు. పబ్లిక్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న దిలీప్, కె.మోహన్, ఏ.వైభవ్, కె.కార్తీక్, షేక్ రెహాన్, హెచ్.సంతోష్, ఎం.సాత్విక్ అనే విద్యార్థులను సన్మానించారు. విద్యతో పాటు క్రీడా రంగంలోనూ పబ్లిక్ స్కూలు విద్యార్థులు ముందంజలో ఉంటున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ మానవ నాగేశ్వరావు, వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటరావు, పి.చంద్రశేఖరరావు, డాన్స్ సెక్రటరీ వెంకయ్య, ట్రెజరర్ కోటా వీరబ్రహ్మయ్య, బాపట్ల పబ్లిక్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.సుబ్బరామయ్య, సూపరింటెండెంట్ శ్రీధర్, పీఈటీలు అన్వర్ బాషా, రాజేష్‌లు పాల్గొన్నారు.

హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

భట్టిప్రోలు: శ్రీ లక్ష్మీ అమ్మవారు ఐశ్వర్య ప్రదాయిని అని సమరసత సేవా ఫౌండేషన్ (ఎస్ఎస్ఎఫ్) బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్, మహిళా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ, బొలగాని విజయలక్ష్మిలు పేర్కొన్నారు. మంగళవారం భట్టిప్రోలు ఎస్ఎస్ఎఫ్ నిర్వాహకులైన మాజీ జెట్పీటీసీ సభ్యురాలు బండారు కుమారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ధర్మ రక్షా బంధన్ కార్యక్రమాలు ధార్మిక సమితి ఆధారంగా నిర్వహించుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, పరియోజన ప్రముక్ పడమట వెంకటేశ్వరరవు, జిల్లా ప్రభుత్వ సంబంధాల ప్రముఖ బొలగాని వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, మండల కన్వీనర్ వేల్పూరి నివాసరావు, బూర్లె అరుణ కుమారి, పసుపులేటి శ్రీలక్ష్మి, వేల్పూరి అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఉపయోగించుకోవాలి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి కమిషనర్ లక్ష్మీపతిరావు

తెనాలి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర యాప్ ద్వారా ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందరూ ఉపయోగించుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు పిలుపునిచ్చారు. తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. మార్కెట్ మీదుగా గాంధీ చౌక్ వరకూ ర్యాలీ కొనసాగింది. గాంధీ చౌక్‌లో మానవహారం నిర్వహించి వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురపాలక సంఘం అందించే వివిధ రకాల సేవలను వాట్సాప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అవసరమైన వారు సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ విల్సన్ జయకర్, ఆర్‌వో రాంప్రసాద్, ఆర్పీలు, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై ఆగ్రహం



సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చైర్‌పర్సన్ రాధిక

తెనాలి అర్బన్: ఎన్ని సంవత్సరాలు అయిన పారిశుద్ధ్య నిర్వహణలో పూర్తిస్థాయిలో మార్పురావడం లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాలుగో వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. రోడ్లపై వ్యర్థాలు ఉండడాన్ని గమనించిన ఆమె అసహనం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో ఎందుకు వ్యర్థాలను సేకరించడం లేదంటూ సిబ్బందిని ప్రశ్నించారు. పనితీరులో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యాధికారి డాక్టర్ యేసుబాబు, టీపీవో సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

'మార్పు' లఘుచిత్రం షూటింగ్ ప్రారంభం



క్లాప్ ఇస్తున్న సాయి లక్కరాజు

తెనాలి: తక్కువ సమయంలో తక్కువ బడ్జెట్‌తో పెద్ద సందేశాన్ని అందించే లఘు చిత్రాలు నేటి వేగవంతమైన జీవితాలకు ఎంతైనా అవసరం అని స్వరలయ వేదిక వ్యవస్థాపకుడు, విశ్రాంత బ్యాంకు అధికారి సాయి లక్కరాజు అన్నారు. స్థానిక బాలాజీరావుపేటలో అరుణా ప్రొడక్షన్స్ పతాకంపై హరిబాబు నిర్మిస్తున్న 'మార్పు' లఘు చిత్రం తొలి షాట్‌కు మంగళవారం సాయి లక్కరాజు దర్శకత్వం వహించి క్లాప్‌నిచ్చారు. కృష్ణకిషోర్ అందించిన కథను వెంకీ దర్శకత్వంలో తీస్తున్న ఈ చిత్రం షూటింగ్‌లో నటీనటులు ప్రియాంక, స్వీటీ, సైదులు, శాంతి, లక్ష్మణరాజు, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

తెనాలి అర్బన్: టీబీ ముక్తా భారత్ అభయన్‌కు సంబంధించిన సర్వేను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాష్ రమాదేవి సూచించారు. ఇంటెన్సిఫైడ్ ప్రోగ్రాంలో భాగంగా గంగానమ్మపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్, కొలకలూరులోని పీహెచ్‌సీలో మంగళవారం సమావేశం నిర్వహించారు. సర్వే సంబంధిత విధి విధానాలను ఆమె తెలియజేశారు. డాక్టర్ దిలీప్ కుమార్, ఎంపీహెచ్‌వోలు రాజయ్య, వెంకటరెడ్డి, టీబీ యూనిట్ సూపర్‌వైజర్ రవికుమార్ పాల్గొన్నారు.